విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 31, జనవరి 2024 4 పేజీలు

అదాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ సేవలకు అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ వాణి సేవలకు కస్టడీయల్ కేటగిరీలో అవార్డు, సర్టిఫికెట్ పొందింది. కస్టమ్స్ కమిషనర్ సిహెచ్ వెంకయ్య చౌదరి కాకినాడలోనిర్వహించినఅంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవంలో భాగంగా అధాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ మేనేజర్ భాను ప్రకాష్‌కు అవార్డుతోపాటు సర్టిఫికేట్ను అందించారు. ఈసందర్భంగా మంగళవారం అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజె రావు మాట్లాడుతూ అదాని కృష్టపట్నం పోర్టుకు అంతర్జాతీయ వాణిజ్య సేవలకు గుర్తించి అవార్డును అందించడంఎంతో ఆనందాన్ని కలిగిచిందన్నారు.ముఖ్యంగా ఖాతాదారులకు, కస్టమ్స్ ఉద్యోగులను ఈ సందర్భంగా అభినందించారు. అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో అధికృత ఆర్థిక ఆపరేటర్స్ సర్టిఫైడ్ పోర్టు, అదనపు కమిషనర్ నేతృత్వంలో కస్టమ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్ చేంజ్ డేటా కలిగి ఉండడం వలన వేగంగా మరి త్వరితగతిన కస్టమ్స్ క్లియరెన్స్‌తో పాటు త్వరితగతిన కంటైనర్ క్లియరెన్స్ పోర్టు కలిగి ఉందని ఇటువంటి సేవలను అందించడంలో అదాని కృష్ణ పట్నం పోర్ట్ ముందుంటుందని ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఆదాని కృష్ణపట్నం పోరుకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కస్టమ్స్ సేవలను మరింత వేగవంతంగా క్లియరెన్స్ చేసేందుకు ఆదాని కృష్ణపట్నం పోర్ట్ తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం దశల వారీగా కార్యాచరణ రూపొందించుకుని ప్రణాళిక మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని, నిరుద్యోగ యువత తమకు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి స్వంత నిధులతో ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రూప్-2 ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్‌ఆసరా సంబరాల్లో వారికి మెటిరియల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారో వాలంటీర్ల సహకారంతో వివరాలు సేకరించామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం చేసుకుని ఇప్పటివరకు జాబ్ మేళాలు ఏర్పాటు చేశామని, గుంటూరు టార్గెట్ ఐఏఎస్ అకాడమి వారు అత్యుత్తమ శిక్షణ అందచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీంద్రబాబు, కూనం సుధాకర్ రెడ్డి, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్ధార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, టార్గెట్ఐఏఎస్ అకాడమి ప్రతినిధి శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు దగుమాటి శివకోటారెడ్డి, కోడూరు కౌశల్యమ్మ, మహబూబ్ బాష, సయ్యద్ నౌషాద్ బేగం, పుచ్చలపల్లి రాధిక, కొప్పోలు రమాదేవి, గుడి సంధ్య, తోకల తిరుపతమ్మ, పొడమేకల పెంచలయ్య, గంధళ్ల వేణు, సూరా భాస్కర్ రెడ్డి, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, జిల్లా మైనారిటి ప్రధాన కార్యదర్శి షేక్ పర్వీన్, కల్పన, నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా చారిత్రాత్మకం : మంత్రి కాకాణి

సంపూర్ణంగా నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

వైయస్సార్ ఆసరా 4వ విడత నగదు జమ

నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్లు

విశాలాంధ్ర- మనుబోలు : రాష్ట్ర చరిత్రలోనే వైయస్సార్ ఆసరా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడం చారిత్రాత్మక నేపథ్యమని, రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం ఉదయం మనుబోలు ఎంపీడీవో కార్యాల యంలో వైయస్సార్ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్ర మంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా డి బి టి (నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ) పద్ధతి ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిని పారదర్శకంగా, లంచాలకు తావు లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసే విధానానికి శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారని, చెప్పని హామీలను కూడా నెరవేర్చారని కొనియాడారు. 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లె మ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 గ్రూపులకు 122.37 కోట్లు జమ చేసామని మంత్రి కాకాణి వివరించారు.మనుబోలు మండలానికి సంబంధించి నాలుగో విడత వైయస్సార్ ఆసరా ద్వారా 5952 మంది అక్క చెల్లెమ్మలకు రూ. 4.21 కోట్లు మంత్రి జమ చేయగా, ఇప్పటి వరకు 4 విడతలు కలిపి రూ. 17 కోట్లు జమ చేసినట్లు మంత్రి చెప్పారు.ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదే విధంగా పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం 3 వేలరూపాయలకు పెంచి అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మత్సకార భరోసా, వైయస్సార్ చేయూత, రైతు భరోసా వంటి మరెన్నో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను, సైడ్ కాలువలను నిర్మించామని తెలిపారు. త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల

2లో

అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలి

రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్ర

భూ సేకరణలో అసైన్డ్ భూములకు నష్ట పరిహారం చెల్లించాలి

సీపీఐ జిల్లా నాయకులు బలిజేపల్లి, దమ్ము దర్గాబాబు విమర్శ

విశాలాంధ్ర - కావలి : రైతులకు, వ్యవసాయ కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూయాజమాన్య హక్కుల చట్టాన్ని,అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్ 31న జారీ చేసిన జీవో 512 భూ యాజమాన్య హక్కుల చట్టంలో అత్యంత ప్రమాదకరమైన నిబంధనలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు, నివాస స్థలాలు భవనాలు, తదితర అన్ని రకాల స్థిరాస్తులపై హక్కులను నిర్ధారించి, టైటిల్ రిజిష్టర్ లో నమోదు చేసే అధికారం రాజకీయ నాయకుల కనుసన్నలలో మెలిగే రెవెన్యూ శాఖకు కట్టబెట్టనున్నారని చెప్పారు. ఈ చట్టంలో సెక్షన్ 38 ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, భూమి హక్కు అప్పిలేట్ ఆఫీసర్ కు నిర్ణయాధికారం కలిగిన ఏ విషయంలోనైనా సివిల్ కోర్టులకు జోక్యం చేసుకునే అధికారం లేదన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ సలహా మేరకు నీతి అయోగ్

2లో

బీసీలను సర్వనాశనం చేసింది వైసీపీనే : కురు గొండ్ల

విశాలాంధ్ర-రాపూరు:రాష్ట్రంలో బీసీ లను సర్వనాశనం చేసిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.రాపూరు లోని తెలుగు దేశం పార్టీ నిర్మాణ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన జ యహో బీసీ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దం దొలు వేంకటేశ్వర రెడ్డి అద్వార్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతి థిలుగా తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు,వెంకటగిరి మాజీ శాసనసభ్యులు,ఇంచార్జీ కురుగొండ్ల రామకృష్ణ,జిల్లా బిసి సెల్ అధ్యక్షులురుద్రకోటి సదాశివం, జనసేన నాయకులు గూడూరు వేంకటే శ్వర్లు పాల్గోన్న జయహో బిసి కార్యక్రమంలో కురు గొండ్ల మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చేవాళ్ళమని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కార్పొరేషన్ లోన్లు ఎత్తేసారని వెంకటగిరి నియోజకవర్గం మాజీ ఎ మ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మండపడ్డారు.రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు . వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై అనేక దా డులు చేశారని బీసీలకు రక్షణ లేకుం డా పోతుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చి పేదవారికి అండగా నిలబడ్డా మని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కా ర్పొరేషన్ లోన్లు ఎత్తేసి పేదలకడుపు లు కొడుతున్నారని ఆయన మండి పడ్డారు.జిల్లా బిసి సెల్ అధ్యక్షుడలు రుద్రకోటి మాట్లాడుతూ బిసిలను అమాయకులను చేసి మోసగించిన దుర్మార్గుడు జగన్ అని,బిసి లకు జగన్ ఏం చెసాడో చెప్పాలని,ప్రతి గ్రామంలో జగన్ దుర్మార్గపు పాలన పై చర్చ జరగాలని అయిన తెలియ

2లో

ప్రత్యేక హోదా,విభజన హామీలను వెంటనే ప్రకటించాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రానికి ఇచ్చిన వంటి విభజన హామీలను అమలు చేయాలని మంగళవారం నెల్లూరు నగరంలోని ట్రక్ రోడ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బొమ్మ.ఎదుట ఒకరోజు నిహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజనసమాఖ్య జిల్లా కన్వీనర్ షేక్ మున్నా మాట్లాడుతూఏపీకి ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీలు అమలు చేయాలని ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వాలి విశాఖపట్నంకేంద్రంగారైల్వేజోన్ఏర్పాటుచేయాలని,పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలి,విభజన హామీల్లో భాగమైన జాతీయవిశ్వవిద్యాలయాన్నిరాష్ట్రంలోఏర్పాటు చేయాలని రాష్ట్రానికి రావలసిన హక్కులను సాధించడంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత భవిష్యత్ అంధకారంగా మారిందని అన్నారు ఇప్పటికైనా అధికార ప్రతిపక్ష పార్టీలు మేల్కొని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల అభివృద్ధికి రాష్ట్ర హక్కులను సాధించడం కై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని లేని పక్షంలో అఖిల భారతయువజనసమాఖ్య ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్సిరాజ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

2లో

విభజన హామీలను వెంటనే ప్రకటించాలి : ఏఐవైఎఫ్

(మొదటి పేజీ తరువాయి)

శంకర్ కిషోర్ రైతు సంఘంజిల్లాఅధ్యక్షులు షేక్ షానవాజ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ పిడిఎస్యు,అధ్యక్షులు సునీల్,ఏఐఎస్బిరాష్ట్రఅధ్యక్షులు వి వి.ఎస్ చైతన్య పాల్గొని ఏఐవైఎఫ్ చేస్తున్నటువంటి పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఐవైఎఫ్ నగర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

2019లో ప్రతిపాదించిన ఈ చట్టాన్ని దేశంలో మొదటగా ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయడం, మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లొంగుబాటుకు నిదర్శన మన్నారు. భూ హక్కుల చట్టం ద్వారా రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు అత్యంత సులభతరంగా కట్టబెట్టేందుకు కుట్రపూరిగా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. భూ హక్కుల చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కోర్టు కేసులలో 66 శాతం భూ సంబంధ కేసులేనని అయితే వీటి పరిష్కారానికి తగినన్ని కోర్టులు, తగినంతమంది జడ్జీలను, న్యాయ సిబ్బందిని ఏర్పాటు చేయకుండా ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటిని తగులు బెట్టిన చందంగా ప్రభుత్వాలు వ్యవహరించడం తగదన్నారు. ఈ చట్టం వలన భూ సమస్యలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ సేకరణలో పట్టా భూములతో సమా నంగా అసైన్డ్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం అన్యాయమన్నారు. దళితులు, గిరిజనులు, పేదలకు ఈ చట్ట సవరణ తీవ్ర నష్టం తీసుకు వస్తుందని అన్నారు. అసైన్డ్ భూముల చట్ట సవరణ ఆర్డినెన్స్ రద్దుచేసి, 2013 భూ సేకరణ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టం, అసైన్డ్ భూముల చట్ట సవరణ రద్దు చేయాలని కోరారు.

వైయస్సార్ ఆసరా చారిత్రాత్మకం : మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. చివరిగా పొదుపు గ్రూపులకు రూ. 4.26 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాంబ శివారెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఏటీఎం వనజాక్షి ఎంపీపీ వజ్రమ్మ, భాస్కర్ గౌడ్ ,వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మను బోలు జె సి ఎస్ కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరి, ప్రదీప్ రెడ్డి ,ఏడం మల్లికార్జున్ రెడ్డి, బందెల వేణుగోపాల్, వెంకటసుబ్బ యాదవ్, గుండాల ఆదినారాయణ, చముడు గుంట ఏడుకొండలు, చల్లా రవీంద్ర, జిల్లా వైయస్సార్ సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్, సీఐ రాంబాబు, ఎస్ఐ అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, వైయస్సార్ ఆసరా లబ్దిదారులు, మహిళలు పాల్గొన్నారు.

బీసీలను సర్వనాశనం చేసింది వైసీపీనే : కురు గొండ్ల

(మొదటి పేజీ తరువాయి)

జెసారు.గంగొడు నాగేశ్వరావు మాట్లాడుతూ ఒక్క అవకాశం అం టూ అధికారంలోకి వచ్చి జగన్ బిసిలను నమ్మించి మోసగించాడు, ప్రశ్నిస్తే దాడులు,కేసులు పెట్టి బిసి లు గొంతు నొక్కేస్తారా అని ప్రశ్నించారు.పలువురు బిసిలు జగన్ పాలన పై నిప్పులు కురిపించారు ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవ రెడ్డి,తిరుపతి పార్ల మెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణ, రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వ హక కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం, రాపూరు పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరులు,మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,మండల ఉపాధ్యక్షులు ఖాజా మొహిద్దిన్, యూనిట్ ఇంచార్జి లు బొమ్మి రెడ్డి రవీంద్రారెడ్డి, సింహాద్రి,శ్రీధర్, పెంచల య్య,మండల నాయకులు పాప య్య, ఈగ సాంబ శివారెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, రాజా, ఐటీడీపీ సాయి, పరంధామయ్య, వసంత్, గోనుపల్లి వెంకటేశ్వ ర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా రు.

వైఎస్ఆర్ అసరా నాల్గో విడత చెక్కులు పంపిణి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని బిట్ 3 పరిధిలోని మద్దుల మడుగు సమీపంలోని మార్కెటింగ్ కమిటీ కార్యా లయ ప్రాంగణంలో మంగళవారం మండల వైఎస్ఆర్ సీపీ ప్రముఖు లు,మాజీ ఏఎంసి చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్ష ణలో మండల వైఎస్ఆర్ సిపి అధ్య క్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మం డల జెసిఎస్ ఇంచార్జి దందొలు నార యణ రెడ్డి అద్వార్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతిజిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదు రుమల్లి రాంకుమారెడ్డి పాల్గొన్న అసరా చెక్కులు పంపిణి కార్యక్రమం లో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు..స్వయం సహాయక సంఘాల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం పొదుపు మహిళలతో వారితో ముచ్చ టించారుఅనంతరం సభ సమావేశంలో నేదురు మల్లి మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు.కార్యక్రమములో మండ ల వ్యవసాయ సలహా మండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెం చలకోన దేవస్థా పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, మండ ల నాయకులు దుగ్గిరాల డాల్లా నర సింహా రెడ్డి,కొప్పల లీలామోహన్ రెడ్డి,మాదమాల పిచ్చిరెడ్డి,బొడ్డు ధుసూధన రెడ్డి,ఎంపిటిసి బుజ్జి రెడ్డి,గోళ్ళ కొండయ్య,ఏటూరు విజ యం శేఖర్ రెడ్డి,కయ్యూరి మురళీ మోహన్ రెడ్డి,పిట్టబోయిన వెంకట సుబ్బయ్య,సూర్యనారాయణ రెడ్డి, అబ్దుల్ గని,జీబ్ బాబు,సత్తు పెంచల స్వామి, బొమ్మిరెడ్డి వెంకటరమ ణారెడ్డి,గడ్డం వెంకట రమణారెడ్డి, మండల నాయకులు,స్వయం సహా యక సంఘాలు,అత్యదికంగా మహి ళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న వెంట నడిచేందుకు మనమంతా 'సిద్ధం' :మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రజల ఆర్థికాభివృద్ధికి, సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పి ప్రతి కుటుంబంలోనూ ఆర్థిక వెలుగులు నింపిన ముఖ్యమంత్రి జగనన్న వెంట నడిచేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని, సంక్షేమాన్ని అందుకున్న మీరందరూ కూడా సిద్ధంగా ఉండాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేక పాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు జగనన్న మీద యుద్ధం చేస్తుంటే, జగనన్న పేదరికంపై యుద్ధం చేస్తూ ప్రతి ఇంటికి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని తెలి పారు.మెప్మా పీడీ రవీంద్రబాబు, కూనం సుధాకర్ రెడ్డి, జేసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, ఎంపీపీ కేతా వేణు గోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, మెప్మా సీయంయం వంకదారి అంకయ్య, సీఓ మాధవి, సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎం దేవసహాయం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోడేటి సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఎల్ అధ్యక్షురాలు గంధళ్ల లక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకులు, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, చెరు కూరు శ్రీనివాసులునాయుడు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ముజీ బుల్లా, సయ్యద్ జమీర్ బాష, కొప్పోలు వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి, ఆంధ్రా సుబ్బారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర -మనుబోలు : టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మనుబోలు గ్రామం లో తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపాటి కిరణ్ ,కలికి రమేష్ రెడ్డి, ప్రసాద్, జితేంద్ర, మారంరెడ్డి రమణ రెడ్డి, నాగ భూషణం ,చింతల వెంకటేశ్వర్లు, కలికి సుధీర్ రెడ్డి, పిడురు సురేశ్, మందాటి వినోద్, కొట్టె రాజగోపాల్, బండికట్టు రవి, బోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అడపాల పునోద్, రేవురు సుమంత్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమా దం జరిగింది పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాల కేశవులను స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని ఆకతాయిలు పాత స్టోర్ రూమ్ కు నిప్పు పెట్టి ఉంటారని అనుమానం తెచ్చారు దీని కారణంగా రూములో ఉన్న పాత పేపర్లు ఫర్నిచర్ ప్లాస్టి డబ్బులు దగ్ధమయ్యాయి అన్నారు.

అపుస్మా ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ పరీక్షను నిర్వహించారు. ఆత్మకూరు డివిజన్ లోని 13 ప్రైవేట్ హైస్కూల్ నుంచి 69 మంది విద్యార్థుల పరీక్షలు హాజరయ్యారు. ఈ పరీక్షలో ఏఎస్ పేట రాగూర్ పాఠశాలకు చెందిన కె మోహన్ నరేంద్ర అనే విద్యార్థి 120 మార్కులకు గాను 114 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో సంగం వికాస్ పాఠశాలకు 109, చేజర్ల లుంబిని పాఠశాలకు చెందిన విద్యార్థి కె కృష్ణ కౌశిక్ 114 మార్కులు సాధించారు. వీరికి ప్రథమబహుమతి రూ. 3వేలు, ద్వితీయ బహుమతి రూ. 2లు, తృతీయ బహుమతి రూ. 1000 అందచేశారు. ఈ కార్యక్రమంలో అపస్మా అధ్యక్షులు జి ప్రభాకర్ రావు, ఎంఈఓషేక్ నజీర్ భాషా, ఎంఈఓ 2 చలపతి, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, ఆత్మకూరు ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకూరు బ్రేక్ ఇన్స్పెక్టర్ రాములు, ఎస్ ఎస్ వి కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్, అపస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వి రమణ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామ్మో హన్ రెడ్డి,సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ కోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలో ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర- ఉదయ గిరి:స్థానిక పట్టణంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికా రులు మంగళవారం తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి బిల్లుపుస్తకాలను తనిఖీ చేశారు ఎరువుల దుకాణాల గోదాములలో ఉన్న ఎరువు బస్తాలను పరిశీలించి అనంతరం వాటి తూకాలను తనిఖీ చేశారు అనంతరం కావలి వ్యవసాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ ఎరువుల దుకాణం యాజమానులు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:; GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 13/2022

Between
M/s Chalapathi Chit Fund (P) Ltd. Guntur Rep by its Manager/Foreman - Disputant
Vs
Ramadurgam Bharathi and 5 others - Opponents

1) Opp-4: Kalakala Venkateswara Prasad, S/o Munaswamy, aged about 40 years, Emp No 1142190. School Asst. (Hindi), ZPH School, Thugundram (V). GD Nellore(M), Chittore(Dt)

Please take notice that the above Dispute is filed against Opponent No.4 of you and 5 others for Recovery of Claim Amount and the same is posted on **05.03.2024** for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits, Guntur at **2.00 pm.** If you fail on that day that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)

M/s. Chalapathi Chit Fund (P) Ltd.
Guntur Rep by its Branch Manager

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజినల్ ఆఫీస్, హైదరాబాద్. నెం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009.

[నిబంధన 8 (1) చూడుము]
స్వాధీనత ప్రకటన
(స్థిరఆస్తి కొరకు)

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు,సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత ఎం/ఎస్. శ్రీ అవిష్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ హెచ్.నెం. 8-3-236/2 మరియు 3/ఎ-404, డ్రీమ్‌హోమ్ హౌసింగ్, యూసఫ్‌గూడ, హైదరాబాద్ వద్ద, తెలంగాణ-500005 దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వాములు (1) శ్రీ వరదబండి భద్ర పోతానారెడ్డి & (2) శ్రీ వరదబండి సుమన్ రెడ్డి మరియు హామీదారు (3) శ్రీమతి వరదబండి శాంతకుమారి అందరూ నివసించునది: హౌస్ నం.25-1-732, జెడ్‌పి కాలనీ, 2వ లైన్, ఏకే నగర్, నెల్లూరు-524004. వీరికి నోటీసులో ప్రస్తావించబడిన విధముగా భవిష్యత్తు వడ్డీ మరియు వ్యయాలతో 12.01.2023 నాటికి ఎం/ఎస్. శ్రీ అవిష్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి 14.11.2023 నాటికి **రూ.93,99,833.60** (తొంభై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పైమూడు రూపాయల అరవై పైసలు మాత్రమే) లను నదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ చట్టంలోని సెక్షన్ 13(2) కింద **తేది.15.11.2023** న డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది.
నదరు బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని నిబంధన 8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్-4 కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న ఆస్తులను **బాంధనప్రాయంగా 30 జనవరి, 2024** న స్వాధీన పరచుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందమైనా భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై వ్యయాలతో 29.01.2024 నాటికి ఎం/ఎస్. శ్రీ అవిష్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఖాతాలో పరపతి సౌకర్యాలకు సంబంధించి **రూ.96,60,638.60** (తొంభై ఆరు లక్షల అరవై వేల ఆరువందల ముప్పై ఎనిమిది రూపాయల అరవై పైసలు మాత్రమే) లకు గాను **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికిలోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

వరదబండి శాంతకుమారి సొంత ఆస్తి: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-1 ఏరియా, జెడ్.పి. కాలనీ, నెల్లూరు మున్సిపల్ లేఅవుట్ ప్లాన్ నం. టి.ఆర్.ఎస్.ఐ1/3106/68 ద్వారా భూమి సర్వే నం.2016/1, ప్లాట్ నం.39 ఆధారంగా ఉన్న భూమి నందు అన్ని ఇతర నిర్మాణాలు, మెరుగుదలలు, అనుభవ హక్కులతో పాటు ప్రస్తుతం ఉన్న మరియు దానికి అనుబంధంగా ఉన్నవాటితో పాటు డోర్ నెం.25/1/600తో ఉన్న భవనంతో పాటు 222.969 చదరపు మీటర్ల కొలత భూమి యావత్తు. నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తేది: 22-08-1986 నాటి విక్రయ దస్తావేజు నెం.4850/1986 లో మరింత విపులంగా వివరించబడింది. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.38 దక్షిణం: ప్లాట్ నం.40, తూర్పు: లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నం.33

తేదీ : 30-01-2024 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : నెల్లూరు జిల్లా ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

అన్ని వర్గాలను సంఘటితం చేసిన వ్యక్తి గాంధీజీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : స్వాతంత్ర ఉద్యమంలో అన్ని ప్రాంతాల వారిని, వివిధ వర్గాలు వారిని సంఘటితం చేసి బ్రిటిష్ వారిపై ఐక్య పోరాటం జరిపిన వ్యక్తి మహాత్మా గాంధీ అని తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న జాతిపిత గాంధీజీ విగ్రహానికి ఆర్య వైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు గుడివాడ ఉమామహేశ్వరరావు, కార్యదర్శి చందా వెంకటస్వామి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చెక్క శ్రీనివాసులు, వనిత క్లబ్ ప్రెసిడెంట్ గుడివాడ సుజాత, పంటపాలెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, వైసిపి ఎస్సీ సెల్ నాయకులు కావలి కృపానందం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

మోడీ ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి:బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు : మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సాధారణ కుటుంబాలకు భద్రత ఉండాలనే సంకల్పంతో రెండు ఇన్సూరెన్స్ పథకాలను అతి తక్కువ ప్రీమియంతో ప్రవేశపెట్టారని జిల్లా బిజెపి నేత బోలా శ్రీను పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇన్సూరెన్స్ స్కీములనుఇప్పటికే చేసుకున్న వారు కొంతమంది ఉన్నప్పటికీ, ఈ దేశంలో ఇంకా చేసుకోవాల్సిన వారు కోట్లలో ఉన్నారు. బ్యాంకులో అకౌంట్ లేని వారు ఎవరైనా ఉంటే వారు జీరో అకౌంట్ కూడా చేసుకొన వచ్చును.జీరో అకౌంట్ ఉన్నవారు కూడా ఈ ఇన్సూరెన్స్ స్కీములలో చేరవచ్చు అని అన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మహాత్మునికి ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ట్రంక్ రోడ్ లో ఉన్న గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సుమారు మూడు దశాబ్దాలు శాంతి, అహింస ఆయుధాలుగా మలుచుకొని స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా బ్రిటిష్ వారిపై పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానుభావుడని కొనియాడారు. రాబోయే ప్రభుత్వం జనసేన, టిడిపి ప్రభుత్వమని ఘంటా పదంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, తోట శంకరయ్య, బత్తల వెంకట తేజ, ప్రవీణ్, లక్ష్మణ్, రామకృష్ణ, బచ్చు ప్రసాదు, అమీర్ శెట్టి సుబ్బారావు, తిరుమల శెట్టి నారాయణ , ఆనాల బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

వృత్తి విద్యలో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వృత్తి విద్య శిక్షణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యుత్తు సబ్ స్టేషన్ రాజ్ కుమార్ విద్యుత్తు వినియోగంపై అవగాహన కల్పించారు. మంగళవారము స్థానిక విద్యుత్తు సబ్ స్టేషన్ లో విద్యార్థులకు విద్యుత్తు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని వృత్తివిద్యా ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి నిర్వహించారు. విద్యుత్తు రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు సరఫరా అయ్యే పరికరాలతో పాటు వివిధ రకాల పరికరాల గురించి వివరించారు. విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తు ఎలా సరఫరా అవుతుందని ఎలా వినియోగించుకోవాలనే విషయాలపైనేడు అన్ని రంగాల్లో విద్యుత్తు చాలా అవసరమని విద్యుత్తు ను చాలా పొదుపుగా వినియోగించుకోవాలన్నారు విద్యతోపాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహమూర్తి విద్యార్థులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ: నెల్లూరు విభాగము

షార్టు టెండర్ ప్రకటన

Tender notice No:02/EE/RIC/NLR/2023-24 తేది:30.01.2024

నెల్లూరు జిల్లా యందు 9.12 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 1పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేది 02.02.2024 టెండర్ స్వీకరణకు చివరి తుది 05.02.2024 మ. 3.30 గంటల వరకు.
మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీర్

మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోతే ఎలా?

విశాలాంధ్ర-జలదంకి: మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోతే ఎలా? అంటూ.. సమావేశానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. అందరూ అధికారులు వస్తేనే మండలంలో జరిగే అభివృద్ధి సమస్యలు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలుస్తాయని, కొందరు అధికారులు మాత్రమే వస్తున్నారని వారిపై చర్యలు ఉండవా అంటూ హాజరు కాని అధికారుల తీరుపై, చర్యలు తీసుకొని అధికారుల తీరుపై, ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు సంధించారు. మంగళవారం జలదంకిలోని ఎంపీడీవో కార్యాలయంలో జలదంకి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ జి వెంకట రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మండల ఉపాధ్యక్షులు అయిన పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ జలదంకి ఎంపీడీవోగా సింగయ్య మూడు నెలలు పనిచేసినా, మండలంలోని ప్రజా ప్రతినిధుల మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లాకు ఎంపీడీవో బదిలీ కావడం బాధాకరమన్నారు. మరలా ఎన్నికల తరువాత ఆయననే జలదంకి మండల ఎంపీడీవో గా తీసుకొచ్చుకుందామని అన్నారు. ఎన్నికల తర్వాత కూడా మండలంలో ఎంపిటీసీలు, జడ్పిటిసి, సర్పంచులుగా ప్రస్తుత ప్రజాప్రతినిధులే మరో రెండేళ్ల పాటు కొనసాగుతామన్నారు. ఎటువంటి భేషజాలు లేకుండా వచ్చే రెండేళ్ల మండల అభివృద్ధికి పాటుపడదామని ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బ్రాహ్మణక్రాక, జలదంకి ,సోమవారపాడు పంచాయతీల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంజూరైన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు అక్కడి సర్పంచులు ఇంజనీరింగ్ అసిస్టెంట్,ఏఈల ద్వారా చేపట్ట వలసిన పనులకు ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలన్నారు.ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల కింద జల దంకి మండలంలో 65 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ప్రతి పంచాయతీకి ఈ నిధులు వస్తాయని, సిసిరోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి ఎస్టిమేషన్ లు సిద్ధం చేసుకోవాలని ,సర్పంచులు సచివాలయ సిబ్బందికి సూచించారు. చామదల జగనన్నలే అవుట్‌లకు సంబంధించి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు నాలుగు సంవత్సరాలు అయినా ఇప్పటికీ రాలేదని ఎంపిటిసి పసుపులేటి అమరావతి మండల సమావేశంలో అధికారులు పాలకుల దృష్టికి తీసుకొచ్చారు. పలు శాఖల అధికారులు తమ శాఖల లో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివలీలమ్మ, మండల ఉపాధ్యక్షురాలు మేకల ధనమ్మ, ఎంపీడీవో సింగయ్య,సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, గండు వెంక రెడ్డి, బోడిమల్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలపై అవాహనపెంచుకోవాలి

విశాలాంధ్ర-జలదంకి :సమాజంలో యువత గాంధీజీ సిద్ధాంతాలపై అవగాహన పెంచుకొని బాద్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి కోరారు. అహింసా మార్గంలో నడుస్తూ వ్యసనాలకు వ్యతిరేకంగా ఆరోగ్యంగా జీవించాలన్నారు. అవినీతి రహిత మరియు మద్యరహిత సమాజం కొరకు కృషి చేయాలనీ కోరారు. దేశభక్తిని పెంచుకొని మహాత్మగాంధీ కలలు గన్న సమాజం కొరకు ప్రజాప్రతినిధులు, పౌరసంస్థలు కృషిచేయాలని కోరారు.

విద్యాసంస్థల బస్ డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యా సంస్థల బస్సు డ్రైవర్లకు హెల్పర్స్ కు రహదారి భద్రత మీద అవగాహనా సదస్సును నక్షత్ర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ స్కూల్ బస్సు డ్రైవర్స్ ను ఉద్దేశించి రహదారి భద్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో కళాశాల యాజమాన్య డైరెక్టర్ పోకా శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్ ఒంగోలు జార్జ్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జన సేన వేంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎవరు-వీరమహిళ కస్తూరి

విశాలాంధ్ర-రాపూరు:వేంకటగిరి నియేజక వర్గ జన సేన కన్వీనర్ నెనని గూడూరు వేంకటేశ్వర్లు చెప్తూ అన్ని సమావేశాల్లో పాల్గొంటూ జన సేన పార్టీ పరువు తీస్తున్నారని అధికారికంగా ఎటువంటి ఆదేశాలు లేకుండానె తనుకు తానే నియేజక వర్గ కన్వీనర్ ప్రకటించు కొంటూ తెలుగు దేశం పార్టీ,జన సేన కూటి మి సమావేశలలో పరువు తీస్తున్నా రని ఈ విషయమై నెల్లూరు జిల్లా జన సేన అధ్యక్షులు చెన్నారెడ్డి మనుకాంత్ రెడ్డి తెలియ జెసినా నిమ్మకు నీరెత్తినట్లు వున్నా రని రాపూరు జనేసన మండల వీర మహిళ కొండాపురం కస్తూరి అవేదన వ్యక్తం చేశారు.చిరంజీవి పార్టీ పెట్టినప్పటి నుండి పార్టీ లో పనిచే స్తు,పవన్ కళ్యాణ్ సిద్దాంతలతో జనసేన పార్టీ మొదలు పెట్టినప్పటి నుండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొం టున్న నన్ను కించెపరిచే విధంగా చెస్తున్నాడని నల్గురుని వేంకట వే సుకోని గ్రామాల్లో తిరుగుతూ జనసేన కన్వీనర్ అని చెప్తున్నాడని, కన్వీనర్ గా ఎవరు నియమించారో జిల్లా జనేసన అధ్యక్షులు చెన్నారెడ్డి మనుకాంత్ రెడ్డి వేంకటగిరి నియేజక వర్గ ప్రజల కు తెలియజేయాలని వీర మహిళ కస్తూరి డిమాండ్ చేశారు.

ఆర్టీసి డిపోలో గెట్ మీటింగ్ నిరసన-ఏవి రమణయ్య

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని ఏపి ఎస్ ఆర్టీసి డిపోలో మంగళ వారం నేషనల్ మజ్దూర్ యూనియ న్ డిపో కార్యదర్శి ఏ.వి. రమణయ్య అద్వార్యంలో నిరసన గెట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ నిరస న సమావేశంలో విశాఖపట్నం డిపి టిఓ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా రాష్ట్ర కమిటి పిలుపు మేర కు నిరసన గేట్ మీటింగ్ జరిగిందని తెలియజెసారు.ఈ సందర్భంగాఏ.వి మాట్లాడుతూ విశాఖపట్నం డిపి టిఓ రిజియన్ నాయకులు పట్ల, కార్మికులు పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈడితో చర్చల ద్వారా పరిష్కరించుకున్న వాటిని కూడా పరిష్కరించకుండా వారిమీద అక్రమ కేసులు బనా యించి వేధించినారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్యారేజి సెక్రటరీ కె.. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి భవిష్యత్తులో ఏ పిలు పునిచ్చినా సిద్దంగా ఉండాలని పిలు పునిచ్చారు.

నెల్లూరులో 'మోటో వాల్ట్' సూపర్ బైక్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: ప్రీమియం మొబిలిటీ ఆఫర్ల స్పెక్ట్రమ్ను విస్తృతం చేయడానికి, అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రై.లి మహావీర్ గ్రూప్ కంపెనీ, నెల్లూరులో మల్టీ బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీ అయిన మోటో వాల్ట్ తన సరికొత్త వెంచర్ను ప్రారంభించింది. ప్రతి కస్టమర్ అత్యుత్తమ సూపర్బైక్ అనుభవాన్ని కలిగి ఉండేలా భారతదేశం అంతటా బహుళ టచ్పాయింట్లను ఏర్పాటు చేయాలనేది కంపెనీ లక్ష్యం. మోటో వాల్ట్ షోరూమ్ మెడికోవర్ హాస్పిటల్ ఎదురుగా అయోధ్య నగర్ ఎక్స్టెన్షన్, , పినాకిని అవెన్యూ నెల్లూరులో మోటార్ వంటి అంతర్జాతీయ బ్రాండ్ల నుండి ప్రపంచ శ్రేణి సూపర్ బైక్లను ప్రదర్శిస్తుంది. ఇంకా, తన బహుళ- బ్రాండ్ ఫ్రాంచైజీ ద్వారా మరిన్ని ప్రపంచ-స్థాయి బ్రాండ్లను పరిచయం చేయాలని యోచిస్తోంది. అవుట్లెట్లు ఎండ్-టు- ఎండ్ సేల్స్, సర్వీస్ స్పేర్ సపోర్ట్నుఅందించేలారూపొందించబడ్డాయి, అదే సమయంలో ప్రత్యేకమైన దుస్తులు,ఉపకరణాలను కూడా ప్రదర్శిస్తాయి.ఈ సందర్భంగా వికాస్ జబఖ్, అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, "ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియాలో, మా కస్టమర్లతో సంబంధాల ద్వారా విలువలను సృష్టించడం మా ప్రధాన ప్రయత్నాలలో ఒకటి. ఈ దిశలో మా నిబద్ధతను మరింత బలోపేతం చేసేందుకు, నెల్లూరులో మోటో వాల్ట్ అనే మల్టీ-బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజీని ప్రారంభించడం పట్ల మేము గర్విస్తున్నాం. ఈ ప్రయోగం మా గౌరవనీయమైన కస్టమర్లకు సమగ్రమైన ఉత్పత్తులు, విక్రయాలు సేవా మద్దతును విస్తరించాలనే మా నిబద్ధతను మరింత బలపరుస్తుంది. భారతదేశం అంతటా మోటో వాల్ట్ షోరూమ్లను ప్రారంభించడం వెనుక మా దృష్టి సూపర్బైక్ ఔత్సాహికులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్లు, విశిష్ట ఉత్పత్తులను అనుభవించేలా చూడడమే మా లక్ష్యం.ఈ సందర్భంగా హరీష్ రావు, మోటో వాల్ట్- నెల్లూరు డీలర్ ప్రిన్సిపల్, కొత్త డీలర్షిప్ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, "మోటో వాల్ట్ ఇండియాతో అనుబంధించడం మాకు ఆనందంగాఉంది.మాకస్టమర్-ఆధారిత విధానంతో, మోటో వాల్ట్ నెల్లూరులోని నిపుణులు అత్యుత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి కంపెనీచే ప్రపంచ ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందినందున మా కస్టమర్లందరికీ ఇబ్బంది లేని ప్రీమియం అమ్మకాలు సేవా అనుభవాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. మోటో వాల్ట్ భారతదేశం అంతటా వేగంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సూపర్బైకింగ్ పట్ల అదే విధమైన అభిరుచితో భాగస్వాముల కోసం దూకుడుగా వెతుకుతోంది.జోన్టెస్‌ల శ్రేణి రూ. 2,79,000 ఎక్స్-షోరూమ్ ప్రారంభమవుతుంది.

గృహ సారథి మృతికి సంతాపం వ్యక్తం చేసిన జెసియస్ కమిటీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు వడ్డి పాలెం సచివాలయం క్లస్టర్ 5 గృహ సారధి పారాబత్తిన మాధవరావు మృతి వైయస్సార్ సిపి పార్టీకి తీరిన లోటు. ఆయన మరణానికి శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు ఒక సంవత్సరం కాలం వ్యవధిలో భార్యా భర్తలు ఇద్దరూ మరణం కుటుంబం జీర్ణించుకోలేని పరిస్థితి వారి కుమారుడు కుమార్తెలకు ప్రగాఢ సానుభూతి ఎమ్మెల్యే తెలిపమన్నారని జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ తెలిపారు. మాధవ భౌతిక కాయాన్ని సందర్శించి సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు పాశం కొండయ్య నివాళులు అర్పించారు. కుమారుడు పారాబత్తిన రాజశేఖర్ కుమార్తెలు చందన, సోనీ లను పరామర్శించిన మనోదైర్యం కలిగి వుండాలి అని తెలిపారు.

అంబేడ్కర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు లో అంబెద్కర్ అసోసియేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది .చాలా కాలం గా ఈ అసోసియేషన్ ద్వారా బడుగు బలహీన బీసీ మైనార్టీ ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక చైతన్యం లో కీలక పాత్ర పోషిస్తూ అంబెడ్కర్ ఆశయాలను కొనసాగించే దిశగా కార్యక్రమాలు నిర్వహించెడమే కాకుండా అంబెడ్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తారు అనే పేరు ఉన్న అంబెడ్కర్ అసోసియేషన్ లో ప్రతి సారి యువతకు ప్రాధాన్యం ఇస్తూ అందరూ ఒకే మాట మీద ఉండి కమిటీ ని ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది ఇప్పుడు కొత్త కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అంబెడ్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు గా దాసరి ఆదిత్య రామన్ కుమార్ ఎన్నిక కావడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయాలను కొనసాగిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్యదర్శి తాళ్లూరి సునీల్,కోశాధికారి దాసరి రాహుల్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మరియు పలువురు ప్రమాణం చేశారు.

మహిళలకు అండగా సీఎం జగన్ :ఎమ్మెల్యే మహీధర రెడ్డి

విశాలాంధ్ర-లింగసముద్రం : రాష్ట్రంలో మహిళల అభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి ముందుకు సాగుతుందని భావిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల అభివృద్ధికి నిరంతరం అండ అందిస్తూ ఆసరాతో అన్ని వర్గాల మహిళల అభివృద్ధికి ముందుకు సాగుతున్నారని కందుకూరు శాసన సభ్యులు మహీధరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయ సమీపంలో మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన నాలుగో విడత ఆసరా పథకానికి సంబంధించిన నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య తాసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో శేషుబాబు గ్రామ సర్పంచి పులి రాఘవులు జడ్పిటిసి నళిని పద్మ వైఎస్ఆర్ క్రాంతి పథకం అధికారులు వైసిపి మండల జేసిఎస్ కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి మండల నాయకులు తిరుపతిరెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మహిళలు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని ఓ లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రాజంపేట మండలం కమ్మలకుంట గ్రామానికి చెందిన సి వెంకటేష్ 23 లాడ్జిలో బెడ్ బెడ్ షీట్ తో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ గిరిబాబు తెలిపారు. పరిపాడు మండలం రామానాయుడు పల్లి గ్రామానికి చెందిన మేస్త్రి రమణ తో కలిసి తెలంగాణ బేల్దారు పనికి వెళ్లేందుకు లాడ్జిలు రూమ్ తీసుకొని ఉన్నారని తెలిపారు మృతదేహానికి శవపరీక్ష నిర్వహించేందుకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిపారు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ ఆవరణలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు ఇది ఒక ప్రధానమైనది ఈ హామీని ఈరోజు తోటి పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పండుగ వాతావరణం ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డిఅని జడ్పిటిసి ఇంటూరు భారతి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుండి ఎంపిటిసి యానాది సర్పంచ్ సతీష్ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర జే సి ఎస్ కన్వీనర్ అను మోలు వెంకటేశ్వర్లు ఉపసర్పంచ్ గురజాల కిష్టయ్య వైసీపీ నాయకులు హరిబాబు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి శివకుమార్ రెడ్డి బాపతు మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరును స్మార్ట్ సిటీ చేయడమే మా నాన్న లక్ష్యం

మాజీ మంత్రి నారాయణ కుమార్తె షరణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఎంతో అభివృద్ధి చేశారని. నారాయణ కుమార్తె షరిణి తెలిపారు.ఈవిషయాన్ని ప్రజలందరూ ఆలోచించి.ఈఎన్నికల్లో గట్టినిర్ణయం తీసుకోవాలనిఆమెప్రజల్నిఅభ్యర్థించారు.బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరం 10వ డివిజన్‌లోని ఏసీ నగర్, కళ్యాణ మండపం స్ట్రీట్,వెంకయ్య స్వామి టెంపుల్ తదితర ప్రాంతాల్లో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తిరుమలనాయుడు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసిఆమె పర్యటించారు. ఇంటింట "కెల్లినారాయణ చేసినఅభివృద్ధి తెలియజేశారు. ఈసారి ఎన్నికల్లో మా నాన్నకు అండగా నివాలని ఆమె కోరారు. ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలన్ని ఆయన ఎంతో పట్టుదలతో 47వేల ఇల్లు నిర్మించారన్నారు. అయితే మధ్యలో ఎలక్షన్ కోవడంతోవాటిని ఇవ్వలేక పోయారని ఆతరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పేదల ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. అదే విధంగా నగరంలోని సీసీ రోడ్లను కూడా ఆయన హయాంలోనే వేయడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరంలో ఏం అభివృద్ధి జరిగిందో.ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలందరూ ఒకసారి ఆలోచించాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.ఈ సారిఎన్నికల్లో మానాన్ననిగెలిపించాలనినగరంలోఏవైతే పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయోవాటిన్నింటినికంప్లీట్చేయడంతోపాటుఇంకా నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతారని ఆమె ప్రజలకి హామీ ఇచ్చారు.అనంతరం తెలుగుయువత జిల్లాఅధ్యక్షుడు తిరుమల నాయుడు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు మాజీ మంత్రి నారాయణ హయాంలోనే నెల్లూరు నగరంలో ఎన్టీఎన్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఏసీ బస్ షెల్లర్టు, అన్నా క్యాంటీన్లు, పార్కులు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఇంత అభివృద్ధి చేసిన నారాయణకే ప్రజల్ని ఓటు అడిగితే హక్కు ఉందని తెలిపారు. ఎవరైతే ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారోవారి గొంతు నొక్కడం, అరెస్ట్ లు చేయించడం. అలాగేవారి ఇళ్లపై దౌర్జన్యం చేయించడం వంటి పాలన గత ఐదేళుగా సాగుతుందని ఆరోపించారు. 2024లో నారాయణకి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజల్ని అభ్యర్థించారు. మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి మాట్లాడుతూ నారాయణ చేసిన అభివృద్ధినిమాకు చెబుతున్నారన్నారు. ఏడివిజన్‌కెళ్లినానారాయణకిమంచి స్పందనవస్తుందన్నారు ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కాకర్లవెంకటరావ్, సెక్రటరీ మేరం శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు ఎర్రా వెంకటరావ్, కోటనరేష్, వడ్డేరామారావు, కోటనరసయ్య, బీఎల్ఏలుకోటశ్రీనివాసులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

"ఆడుదాం ఆంధ్రా" పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు - కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు.మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారంగా బుధవారం నుండి జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించి, మూడో తేదీ నాటికి ఫైనల్స్ ముగించనున్నామన్నారు. వివిధ విభాగాల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. క్రీడాకారులకు వసతి, భోజనం సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శర్మద, జెడ్పీ సి.ఈ.ఓ చిరంజీవి, డి.ఆర్.డి.డి సాంబ శివరావు, డి.ఈ.ఓ గంగా భవాని, జిల్లా క్రీడా అధికారి యతిరాజ్, టి.పి.ఆర్.ఓ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

స్పర్శ లెప్రసీపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈరోజు మాచవరం గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు స్పర్శ అవగాహన కార్యక్రమం కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం. ప్రియం వద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈకార్యక్రమం ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహించాలని తెలియజేశారు. ఈరోజు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈరోజు నుండి ఫిబ్రవరి 13 తేది వరకు పక్షోత్సవాలు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు. చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ముఖ్యంగా ప్రారంభ దశలోనే కనుగొని చికిత్స ప్రారంభించాలని సకాలంలో కుష్టి వ్యాధికి చికిత్స పొందకపోతే అది అంగ వైకల్యానికి దారి తీస్తుందని,అదేవిధంగా కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల ఎలాంటి వివక్ష చూపరాదని తెలిపారు.

కార్పూరి ఠాగూర్‌కు భారతరత్నను ప్రకటించడం హర్షణీయం

-అభినందన సభలో బీసీ సంఘ నాయకుల ప్రకటన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : బీహార్ తొలి బీసీ ముఖ్యమంత్రి, దివంగత నేత జన్ నాయక్ కార్పూరి ఠాగూర్ కు, కేంద్ర ప్రభుత్వం భారతరత్నను ప్రకటించడం హర్షినియమని పలువురు బీసీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఠాగూర్‌కు భారతరత్న ప్రకటించడం పై, నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ మినీ సమావేశ మందిరంలో అభినందన సభ నిర్వహించారు. తొలుత ఠాగూర్ చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షులు వేలూరు రంగారావు, నవ నిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లూరు రాము మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలో తొలి బీసీ ముఖ్యమంత్రి ఠాగూర్ అని కొనియాడారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణ కుటుంబం నుంచి ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఠాగూర్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ సభలో జిల్లా నాయి బ్రాహ్మణ ఎంప్లాయి సొసైటీ కార్యదర్శి వినుకొండ వెంకటేశ్వర్లు, నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఎస్ కె.కాలేశా, యాదవ సంఘం అధ్యక్షులు శ్రీహరి, బీసీసంఘ నాయకులు మాల్యాద్రి, పుల్లయ్య, శేషయ్య పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతికి ఇంటూరి నివాళి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు నియోజకవర్గ టీడీపీ కార్యాల యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర పాల్గొన్నారు.

నేటి యువతకు గాంధీ నేర్పిన విలువల రాజకీయాలు నేర్పాలి

నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహాత్మా గాంధీ వర్ధంతిని పుంస్కరిం చుకొని నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల గాంధీ మహాత్ముని విగ్రహానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నివాళులర్పించారు.ఈ సందర్భంగాఅబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గాంధీ సామాన్య కుటుంబంలోజన్మించారని, తమకోసం కాకుండా నిస్వార్థంగా సమాజం కోసం పనిచేస్తేమహాత్ములవుతారని అందుకే ఆయనమహాత్మా అయ్యారన్నారు.అహింసతో ఏదైనా సాధించగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీఅనిభూమి ఉన్నంతకాలం ఆయనను స్మరించుకుంటూనే ఉంటా మని అన్నారు.మహాత్మా గాంధీ విలువలతో కూడిన రాజకీయాలనుప్రోత్సహించారని ఆడబిడ్డ అర్థ రాత్రి రోడ్డుమీద తిరిగిన రోజే మనకు స్వాతంత్రం వచ్చినట్లని అన్నారని కానీ నేడు రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరు వైందని అన్నారు.మనం చేసే ప్రతి పనిలో అవినీతి లేకుండా ఉండాలని, రాజకీ యాల్లో విమర్శలు ఆరోగ్య పరంగాఉండాలనికానీనేటి రాజకీయాల్లో కుటుంబ సభ్యులపై దూషణకు దిగుతున్నారనిఅన్నారు.యువతకు మహాత్మా గాంధీ నేర్పిన విలువల రాజకీయాలు నేర్పాలని ప్రజా సేవ చేయాలని ఆయన చూపిన మార్గంలో అందరం నడవాలని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మం గుప్త, దర్శి హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.0 వేల కోట్లు పంచాయతీ నిధులను జగన్ దారిమళ్ళించారు

ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో దారి మళ్లించిన పంచాయతీ నిధులను తిరిగి కేటాయించాలని,తదితర డిమాండ్లతో నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ రిలే నిరాహారదీక్ష చేపట్టారు.ఈ మేరకు టిడిపి తరఫున నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వారికి సంఘీభావం తెలిపి మద్దతు తెలియపరిచారు.అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీలఅభివృద్ధికిఇవ్వాల్సిననిధులనుఆపేసి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన మొత్తం 10వేల కోట్లనుదారి మళ్లించారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.సంక్షేమం, అభివృద్ధిసమాంతరంగా అమలయితేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు. జగన్మోహన్‌రెడ్డిపాలనలో పంచాయతీలకు బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా లేకుండా పోయిందని అన్నారు.భారతదేశంలో చెక్ పవర్ ఉండేది కేవలం రాష్ట్రపతికి, పంచాయతీ సర్పంచ్‌కేనని నామమాత్రానికి గ్రామసచివాలయాలు ఏర్పాటు చేసినిధులనుదారిమళ్లించారనిఅన్నారు.గ్రామస్థాయి అభివృద్ధి సర్పంచులు వల్లే సాధ్యమవుతుందని ఆ వ్యవస్థను తీసుకుని వచ్చారని, వారికి నిధులు కేటాయించకుండా సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని అన్నారు.